క్లుప్తంగా

'సాక్షి' కథనంపై కలెక్టర్ ఆరా


సారూ.. ఇదేమి తీరు

సాక్షిలో ప్రచురితమైన కథనం

సాక్షి ఎఫెక్ట్..

ఆదిలాబాద్: జిల్లా కేంద్రంలోని యూపీఎస్ ఎన్జీవోఎస్ పాఠశాల విద్యార్థులతో నీటి క్యాన్ మోయించడంపై 'సాక్షి'లో బుధవారం ప్రచురితమైన 'సారూ.. ఇదేమి తీరు' కథనానికి కలెక్టర్ రాజర్షి షా స్పందించారు. ఈ విషయంలో కలెక్టర్ జిల్లా ఉన్నతాధికారుల వివరణ కోరగా, ఆదిలాబాద్ అర్బన్ మండల ఎంఈవో సోమ య్య పాఠశాల ప్రధానోపాధ్యాయుడి వివరణ కోరినట్లు వెల్లడించారు. విద్యార్థులతో పని చే యించకూడదని ఆదేశించినట్లు వివరించారు.

బాధ్యతలు చేపట్టిన తహసీల్దార్

సాత్నాల: సాత్నాల తహసీల్దార్‌గా రామారావు జాదవ్ బుధవారం బాధ్యతలు స్వీకరించారు. బీజేపీ నాయకులు తహసీల్దార్‌ను సన్మానించి, మిఠాయిలు పంచిపెట్టారు. కార్యక్రమంలో బీజేపీ నాయకులు అస్తక్ సుభాష్, రోహిదాస్, రాము, మహేందర్, డోకె సంతోష్, తిరుపతి, రాము, దినేష్, సురేశ్ పాల్గొన్నారు.

గర్భిణులకు సీమంతం

నేరడిగొండ: మండలంలోని వడూర్ అంగన్‌వాడీ కేంద్రంలో గర్భిణులకు బుధవారం సీమంతం చేశారు. ఈ సందర్భంగా ఐసీడీఎస్ సూపర్‌వైజర్ మంజుల మాట్లాడుతూ.. ఆరు నెలల వరకు బిడ్డకు తల్లిపాలే ఇవ్వాలన్నారు. తల్లిపాల ఆవశ్యకతపై ఏఎన్‌ఎంలు గంగామణి, శ్యామల గర్భిణులకు అవగాహన కల్పించారు. పుట్టిన బిడ్డకు ముర్రుపాలు తాగించాలన్నారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్ కవిత, రమ, గంగామణి, మమత, పుష్ప, అనిత పాల్గొన్నారు.

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

తాంసి: తాంసి, తలమడుగు, భీంపూర్ మండలాల్లో గురువారం విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని ఏడీ శ్రావణ్ తెలిపారు. 33 కేవీ అర్లి(టి) ఫీడర్‌లో చెట్ల కొమ్మల తొలగింపు, మరమ్మతుల కారణంగా ఉదయం 9.30 నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు అంతరాయం కలుగుతుందన్నారు. వినియోగదారులు గమనించి సహకరించాలని కోరారు.

బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడిని కలిసిన కౌన్సిల్ సభ్యుడు రాజు

తాంసి: బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్ రావును బుధవారం రాష్ట్ర పార్టీ కౌన్సిల్ సభ్యుడు, తాంసి మాజీ జెడ్పీటీసీ తాటిపెల్లి రాజు మర్యాద పూర్వకంగా కలిశారు. కాగజ్‌నగర్ పట్టణంలో ఆదిలాబాద్ ఎంపీ గోడం నగేశ్‌తో కలిసి శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. తాంసి, భీంపూర్ మండలాల్లో బీజేపీ బలోపేతానికి కృషి చేస్తామన్నారు.

స్పాట్ అడ్మిషన్లు

ఆదిలాబాద్‌టౌన్: ఆదిలాబాద్ పట్టణంలోని బంగారుగూడ మోడల్ స్కూల్ ఇంటర్ ప్రథమ సంవత్సరంలో ఖాళీగా ఉన్న సీట్లకు స్పాట్ అడ్మిషన్లు నిర్వహిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ బి.రాజశేఖర్ ఒక ప్రకటనలో తెలిపారు. కళాశాలలో ఎంపీసీ, బైపీసీ, సీఈసీ, ఎంఈసీ గ్రూపుల్లో అడ్మిషన్ల కోసం దరఖాస్తు చేసుకోవాలని పేర్కొన్నారు. ఆసక్తిగల విద్యార్థులు సర్టిఫికెట్లతో హాజరు కావాలని సూచించారు. వివరాలకు 98499 43732 సంప్రదించాలని కోరారు.

ఆదివాసీ దినోత్సవం విజయవంతం చేయండి

సిరికొండ: ఈనెల 9న మండల కేంద్రంలో నిర్వహించే ఆదివాసీ దినోత్సవాన్ని విజయవంతం చేయాలని ఆదివాసీ తుడుం దెబ్బ మండలాధ్యక్షుడు కుంరం యాదవ్ రావు పిలుపునిచ్చారు. బుధవారం తుడుందెబ్బ నాయకులు మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడారు. ప్రపంచ ఆదివాసీ దినోత్సవానికి గ్రామ పటేళ్లు, సార్‌మెడిలు, ఆదివాసీలు తరలిరావాలని కోరారు.

గుడిహత్నూర్: మండల కేంద్రంలో ఈనెల 9న నిర్వహించే ఆదివాసీ దినోత్సవాన్ని జయప్రదం చేయాలని రాజ్ గోండ్ సేవా సమితి జిల్లా ప్రధాన కార్యదర్శి ఉయిక లక్ష్మణ్ పిలుపునిచ్చారు. నాయకులు, ప్రజాప్రతినిధులు, మేధావులు హాజరుకావాలని కోరారు.

ఘనంగా గద్దర్ వర్ధంతి

ఆదిలాబాద్‌రూరల్: మాల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో బుధవారం జిల్లా కేంద్రంలో యుద్ధనౌక, ప్రజా గాయకుడు గద్దర్ ద్వితీయ వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. జిల్లా అధ్యక్షుడు కొప్పుల రమేశ్ మాట్లాడుతూ.. గద్దర్ అనగారిన వర్గాల అభ్యున్నతి కోసం ఎంతో కృషి చేశారని కొని యాడారు. నాయకులు మేకల మల్లన్న, పాశం రాఘవేంద్ర, ముల్కల రాజేశ్వర్, బేర దేవన్న, మహేంద్ర, స్వామి, నరేందర్, సింగర్ అశోక్, ప్రభాకర్, సత్యనారాయణ, అశోక్, ప్రశాంత్, సంటి, రవి, రాజు, రఘు, సుభాష్ పాల్గొన్నారు.

'దారి'ద్ర్యం

- బురదమయంగా గిరిజన గ్రామాల రోడ్లు
- ఇబ్బంది పడుతున్న గ్రామస్తులు


గుట్టపక్కతండాకు వెళ్లే దారి ఇలా..


చిత్తడిగా రాంనగర్ దారి


బురదమయంగా కుచ్చిర్యాలకు వెళ్లే మట్టి రోడ్డు

బోథ్: మండలంలోని పలు గ్రామాలకు వెళ్లే రోడ్లు బురదమయంగా మారుతున్నాయి. మట్టి రోడ్లు కావడంతో చిత్తడిగా మారి కనీసం నడవలేని పరిస్థితి నెలకొందని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. చింతగూడ, నేరేడుపల్లె, కిందిబాబెర, గురుదేవ్ నగర్, రేండ్లపల్లె, కొత్తపల్లె, లక్ష్మీపూర్, సుర్దాపూర్, కుచ్చిర్యాల, రాంనగర్, సాంగ్వి పల్లె, డెమ్మె, సొనాల మండలంలోని పరుపులపల్లె, పెద్దగూడ, మామిడిగూడ, గుట్టపక్కతండా గ్రామాలకు మట్టి రోడ్లు ఉండటంతో బురదమయంగా మారుతున్నాయి. దీంతో ప్రజలు, విద్యార్థులు తీవ్ర ఇబ్బంది పడుతున్నారు. నడవలేని పరిస్థితి నెలకొటుందని వాపోతున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి బీటీరోడ్లు నిర్మించాలని ఆయా గ్రామాల ప్రజలు కోరుతున్నారు.

భక్తిభావం అలవర్చుకోవాలి

నేరడిగొండ: ప్రతిఒక్కరూ భక్తిభావం అలవర్చుకోవాలని బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ అన్నారు. మండలంలోని రాజురా గ్రామంలో నిర్మాణంలో ఉన్న హనుమాన్ ఆలయంలో బుధవారం రాతి ద్వారం ప్రతిష్ఠించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరయ్యా రు. మహాబలేశ్వరం రాతితో తయారైన ద్వారా లను భక్తుల సమక్షంలో ప్రతిష్ఠాపించారు. ఇక్కడి ప్రజలు ఇలాంటి ఆలయాన్ని నిర్మించడటం అభినందనీయమని కొనియాడారు. కార్యక్రమంలో జాదవ్ గణేష్, సవాయిరాం, వసంత్, సుధీర్ రెడ్డి, రాహుల్ పాల్గొన్నారు.

బజార్‌హత్నూర్: ఆధ్యాత్మికంతోనే మానసిక ప్రశాంతత లభిస్తుందని బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ అన్నారు. బుధవారం మండలంలోని మంజరతండా గ్రామంలోని కలుబాబా మందిరంలో ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం దేగామ గ్రామానికి చెందిన ఏరుగట్ల గణేష్‌ను పరామర్శించారు. నాయకులు నిస్తే కై లాస్, చందర్‌సింగ్, కానాసింగ్, రాజారాం, భూమన్న, చంద్రశేఖర్, లక్ష్మణ్, కవీందర్, రమేశ్, అరుణ్ పాల్గొన్నారు.


రాతి ద్వారాన్ని ప్రతిష్ఠిస్తున్న ఎమ్మెల్యే

చెట్లతోనే మానవ మనుగడ

నేరడిగొండ: చెట్లతోనే మానవ మనుగడ సాధ్యమని బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ అన్నారు. వన మహోత్సవంలో భాగంగా బుధవారం మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో నిర్వహించిన కార్యక్రమానికి హాజరయ్యారు. అటవీశాఖ అధికారులతో కలిసి కళాశాల ఆవరణలో మొక్కలు నాటారు. ప్రతిఒక్కరూ తమవంతుగా మొక్కలు నాటి సంరక్షించాలని కోరారు. కార్యక్రమంలో అటవీశాఖ అధికారులు, కళాశాల లెక్చరర్లు, బీఆర్‌ఎస్ నాయకులు పాల్గొన్నారు.

తల్లిపాలే బిడ్డకు శ్రేయస్కరం

ఆదిలాబాద్‌టౌన్: తల్లిపాలే బిడ్డకు శ్రేయస్కరమని రిమ్స్ నర్సింగ్ సూపరింటెండెంట్ అనిత అన్నారు. తల్లిపాల వారోత్సవాల సందర్భంగా నర్సింగ్ విద్యార్థులు బుధవారం జిల్లా కేంద్రంలోని రిమ్స్ ఆస్పత్రిలో నాటక ప్రదర్శన నిర్వహించారు. గర్భిణులు, బాలింతలకు తల్లిపాల ఆవశ్యకత గురించి వివరించారు. తల్లిపాలు పిల్లలకు పట్టించడంతో రోగనిరోధక శక్తి పెరుగుతుందన్నారు. ఆరు నెలల వరకు పిల్లలకు తప్పనిసరిగా పాలు పట్టించాలని సూచించారు. కార్యక్రమంలో నర్సింగ్ సిబ్బంది, గర్భిణులు, బాలింతలు పాల్గొన్నారు.

ఉట్నూర్‌రూరల్: అప్పుడే పుట్టిన బిడ్డకు తల్లిపాలు అమృతం లాంటివని సీడీపీవో ఉమాదేవి అన్నారు. మంగళవారం తల్లిపాల వారోత్సవాల్లో భాగంగా ఐటీడీఏ పరిధిలోని శ్యాంపూర్ గ్రామంలో తల్లిపాల ఆవశ్యకత, ప్రయోజనాలపై సూపర్ వైజర్ చిత్రకళ గర్భిణులకు, బాలింతలకు అవగాహన కల్పించారు. పిల్లల ఆరోగ్యంపై తల్లిపాల ప్రభావం అధికంగా ఉంటుందన్నారు.


అవగాహన కల్పిస్తున్న నర్సింగ్ సిబ్బంది

మావల సబ్‌సెంటర్ తనిఖీ

ఆదిలాబాద్‌రూరల్: ఆదిలాబాద్ రూరల్ మండలంలోని అంకోలి ప్రాథమిక ఆరోగ్యం కేంద్రం పరిధిలోని మావల మండల కేంద్రంలోని సబ్ సెంటర్‌ను జిల్లా వైద్యాధికారులు బుధవారం తనిఖీ చేశారు. రికార్డులను పరిశీలించి, సక్రమంగా లేకపోవడంతో నిర్వాహకులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. రికార్డులు సక్రమంగా ఉండేలా చూడాలని వైద్యాధికారి డాక్టర్ శీరిషను ఆదేశించారు. వర్షాకాలంలో ప్రజలు అనారోగ్యాల బారిన పడకుండా తీసుకోవాల్సిన చర్యలపై అవగాహన కల్పించాలన్నారు. జిల్లా వైద్యాధికారి నరేందర్ రాథోడ్, డిప్యూటీ డీఎంహెచ్‌వో సాధన, జిల్లా ఇమ్యూనైజేషన్ అధికారి శ్రీనివాస్, మిట్టపెల్లి శ్రీధర్, తదితరులు ఉన్నారు.


రికార్డులు పరిశీలిస్తున్న వైద్యాధికారులు

సామూహిక వరలక్ష్మీ వ్రతానికి తరలిరండి

ఆదిలాబాద్: ఈనెల 8న సనాతన హిందూ ఉత్సవ సమితి ఆధ్వర్యంలో నిర్వహించనున్న సామూహిక వరలక్ష్మీ వత్రానికి మహిళలు తరలిరావాలని సమితి అధ్యక్షుడు ప్రమోద్ కుమార్ ఖత్రి కోరారు. జిల్లా కేంద్రంలోని శ్రీరామచంద్ర గోపాలకృష్ణ మఠంలో బుధవారం నిర్వహించిన సమావేశంలో మాట్లాడారు. సమితి ఆధ్వర్యంలో 8న ఉదయం 10.32 గంటలకు వరలక్ష్మీ వ్రతం ప్రారంభం అవుతుందన్నారు. సమావేశంలో మహాగణపతి దేవాలయ ప్రధాన అర్చకుడు ఓం ప్రకాష్ శర్మ, సమితి గౌరవాధ్యక్షుడు బండారి వామన్, ఉపాధ్యక్షుడు రేణిగుంట రవీందర్, సభ్యులు సంతోష్ అగర్వాల్, కందుల రవీందర్, మహిళలు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న ప్రమోద్ కుమార్ ఖత్రి

సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలి

ఆదిలాబాద్‌రూరల్: సైబర్‌నేరాలపై విద్యార్థులు అప్రమత్తంగా ఉండాలని సైబర్ క్రైం డీఎస్పీ హసిబుల్లా అన్నారు. మండలంలోని బంగారుగూడ మోడల్ స్కూల్, కళాశాలలో బుధవారం అవగాహన కల్పించారు. అపరిచిత వ్యక్తులు ఫోన్ చేస్తే స్పందించవద్దన్నారు. బ్యాంకు ఖాతా వివరాలు ఎవరికీ చెప్పవద్దన్నారు.

సైబర్ నేరానికి గురైతే వెంటనే 1930కు ఫోన్ చేయాలన్నారు. అనంతరం విద్యార్థులకు సైబర్‌నేరాలపై క్విజ్ పోటీలు నిర్వహించారు. గెలుపొందిన వారికి బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో సైబర్ క్రైం ఏఎస్సై సరేందర్, ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.


అవగాహన కల్పిస్తున్న సైబర్ క్రైం డీఎస్పీ

సంక్షిప్త వార్తలు

రాష్ట్రస్థాయి విజేతలకు అభినందనలు

ఆదిలాబాద్: హన్మకొండలో ఇటీవల నిర్వహించిన తెలంగాణ 11వ రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్ క్రీడా పోటీల్లో ప్రతిభ కనబరిచిన క్రీడా పాఠశాలకు చెందిన విద్యార్థులను డీవైఎస్‌వో జక్కుల శ్రీనివాస్ అభినందించారు. బుధవారం క్రీడా పాఠశాల ప్రాంగణంలో నిర్వహించిన కార్యక్రమంలో ఎస్. చరణ్, వి.మహేశ్, శివానిలకు అభినందించారు.

సన్మానం

ఉట్నూర్‌రూరల్: రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్ పోటీల్లో పథకం సాధించిన నగేశ్‌ను జిల్లా గిరిజన క్రీడల అధికారి పార్థసారథి, ప్రధానోపాధ్యాయులు ఉత్తం, సీనియర్ పీడీ హేమంత్ బుధవారం స్థానిక క్రీడా పాఠశాలలో సత్కరించారు.

నవోదయ పాఠశాలకు ఎంపిక

బోథ్: బోథ్ మండలంలోని కంటేగాం గ్రామానికి చెందిన ఆదివాసీ విద్యార్థి నైతం సాయి దీపక్ నవోదయ పాఠశాలకు ఎంపికయ్యాడు. ఈ సందర్భంగా గ్రామంలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు, గ్రామస్తులు బుధవారం విద్యార్థిని ఘనంగా సన్మానించారు.

దరఖాస్తుల ఆహ్వానం

జైనథ్: మండల కేంద్రంలోని ఆదర్శ పాఠశాలతో పాటు కస్తూరిబా గాంధీ పాఠశాలలో ఖాళీగా ఉన్న సహాయక వంట మనిషి, ఆదర్శ పాఠశాలలో మహిళా హాస్టల్ హెడ్ కుక్, వాచ్‌మెన్, మధ్యాహ్న భోజన నిర్వాహకుల పోస్టులు ఖాళీ ఉన్నాయని, ఈనెల 12 లోపు దరఖాస్తు చేసుకోవాలని ఎంఈవో రవీందర్ బుధవారం తెలిపారు.

ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం ప్రారంభం

ఆదిలాబాద్‌టౌన్: బోథ్ నియోజకవర్గ ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయాన్ని బుధవారం ప్రారంభించారు. మాజీ ఎమ్మెల్యే జోగు రామన్నతో కలిసి బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ అనిల్ జాదవ్ ప్రారంభించారు. అనంతరం ప్రత్యేక పూజలు చేశారు.

తప్పులు లేకుండా చూడాలి

బోథ్: ఓటరు జాబితాలో తప్పులు దొర్లకుండా చూడాలని జిల్లా పంచాయతీ అధికారి రమేశ్ అన్నారు. బుధవారం బోథ్ మండల పరిషత్ కార్యాయానికి వచ్చిన సందర్భంగా అధికారులకు పలు సూచనలు చేశారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికలకు సిద్ధంగా ఉండాలని సూచించారు.

బుర్రకథపై అవగాహన

బోథ్: మండల కేంద్రంలోని తెలంగాణ మోడల్ స్కూల్‌లో ప్రిన్సిపాల్ అనురాధ ఆధ్వర్యంలో తెలంగాణ సంస్కృతిని అద్దం పట్టే బుర్రకథను బుధవారం ప్రదర్శించారు. తెలంగాణలో ఉన్న చరిత్రను సంస్కృతిని విద్యార్థులకు పరిచయం చేసే విధంగా బుర్రకథ కొనసాగింది.

నిరుద్యోగ యువతను మోసం చేసిన కాంగ్రెస్

బోథ్: కాంగ్రెస్ నిరుద్యోగ యువతను మోసం చేస్తుందని టీడీపీ ఆదిలాబాద్ పార్లమెంట్ తెలుగు యువత అధ్యక్షుడు నాగన్న బుధవారం ఆరోపించారు. బోథ్ మండల కేంద్రానికి వచ్చిన సందర్భంగా ఆయన మాట్లాడారు. ఉద్యోగ అవకాశాలు కల్పించకుండా జాప్యం చేస్తుందన్నారు. నాయకులు శివారెడ్డి, చందు, నారాయణ, బొజ్జ లక్ష్మణ్, గంగారెడ్డి పాల్గొన్నారు.

ఢిల్లీ ధర్నాలో ఆడే గజేందర్

నేరడిగొండ: బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కోసం న్యూ ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద బుధవారం నిర్వహించిన మహా ధర్నాలో కాంగ్రెస్ బోథ్ నియోజకవర్గ ఇన్‌చార్జి ఆడే గజేందర్ పాల్గొన్నారు. ఆయన వెంట డీసీసీబీ అధ్యక్షుడు అడ్డి భోజారెడ్డి, గ్రంథాలయ చైర్మన్ మల్లెపూల నర్సయ్య, గోక గణేష్ రెడ్డి పాల్గొన్నారు.

పాఠశాల తనిఖీ

బోథ్: మండలంలోని కరత్వాడ గ్రామంలో ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలను బుధవారం ఆదిలాబాద్ డీపీవో రమేశ్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన విద్యార్థుల పఠాన సమర్థ్యాన్ని పరిశీలించారు. ఉపాధ్యాయులు బోధించిన అంశాలను ఏ మేరకు నేర్చుకున్నారో అడిగి తెలుసుకున్నారు. ఆయన వెంట ఎంపీడీవో రమేశ్, ఎంపీవో అతుల్ కుమార్, తదితరులు ఉన్నారు.

సమస్యలు పరిష్కరించాలి

ఆదిలాబాద్‌టౌన్: ఆదిలాబాద్ పట్టణంలోని ఖానాపూర్, అంబేడ్కర్‌నగర్ వార్డుల్లో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని ఎన్‌ఆర్‌ఎస్ పార్టీ ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు షేక్ అస్లమ్ డిమాండ్ చేశారు. బుధవారం ఆయా కాలనీల్లో పర్యటించి ప్రజా సమస్యలు అడిగి తెలుసుకున్నారు. మున్సిపల్ కమిషనర్‌కు విన్నవించినా ఫలితం లేకుండా పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. సమస్యలను పరిష్కరించకుంటే మున్సిపల్ కార్యాలయం ఎదుట ధర్నా చేపడుతామని హెచ్చరించారు.

క్రీడాకారులకు వైద్య పరీక్షలు


వైద్య పరీక్షలు చేస్తున్న వైద్యులు

ఆదిలాబాద్: పరివర్తన ఫౌండేషన్ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని జయేంద్ర క్రికెట్ అకాడమీలో బుధవారం క్రీడాకారులకు వైద్య పరీక్షలు నిర్వహించారు. శిక్షకుడు జయేంద్ర పటాస్కర్ మాట్లాడుతూ.. 40 మంది క్రీడాకారులకు హెపటైటిస్ బి రక్త పరీక్షలు నిర్వహించినట్లు వెల్లడించారు. కార్యక్రమంలో డాక్టర్ సతీష్, సాయి ప్రశాంత్, ఉపేందర్ యాదవ్, దీపక్, రవి, సందీప్ రాథోడ్, సత్యనారాయణ పాల్గొన్నారు.


'చలో హైదరాబాద్' జయప్రదం చేయండి

ఆదిలాబాద్‌టౌన్: పెన్షనర్ల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఈనెల 15న ఇందిరా పార్క్ వద్ద మహాధర్నా చేపడుతున్నట్లు తెలంగాణ ఆల్ పెన్షనర్స్, రిటైర్డ్ పర్సన్ అసోసియేషన్ అధ్యక్షుడు శశికాంత్ అన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలో సమావేశం నిర్వహించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పెన్షనర్ల సమస్యలను పట్టించుకోవడం ఆరోపించారు., రిటైర్డు అయిన ఉద్యోగులకు పెన్షన్ బెనిఫిట్స్ వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. వెల్‌నెస్ సెంటర్‌లో మందుల కొరత లేకుండా చూడాలని తెలిపారు. మహా ధర్నాకు జిల్లా నుంచి అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని కోరారు.

అవయవ దానంపై అవగాహన అవసరం

ఆదిలాబాద్‌టౌన్: యువతకు అవయవ దానంపై అవగాహన ఉండాలని బీఆర్‌ఎస్ జిల్లా అధ్యక్షుడు జోగు రామన్న అన్నారు. ఆదిలాబాద్ పట్టణానికి చెందిన గజేందర్ నాయుడు జయంతిని పురస్కరించుకొని బుధవారం రవీంద్రనగర్‌లో అవయవదానంపై అవగాహన కల్పించారు. పలువురు యు వకులు అవయవదాన పత్రాలు అందజేశారు. మున్సిపల్ మాజీ చైర్మన్ జోగు ప్రేమేందర్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ మెట్టు ప్రహ్లాద్, యాసం నర్సింగ్‌రావు, సతీష్ పాల్గొన్నారు.

చీరలు పంపిణీ


చీరలు పంపిణీ చేస్తున్న జోగు రామన్న

బేల: మండల కేంద్రంలోని రుద్ర ఫిల్లింగ్ స్టేషన్ ప్రాంగణంలో బుధవారం అడనేశ్వర ఫౌండేషన్ చైర్మన్ సతీష్ పవార్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. మాజీ ఎమ్మెల్యే జోగు రామన్నతో కలిసి 200 మంది మహిళలకు చీరలు పంపిణీ చేశారు. అనంతరం అన్నదానం నిర్వహించారు. జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ రావుత్ మనోహర్, నాయకులు ప్రమోద్‌రెడ్డి, ఠాక్రే గంభీర్, జక్కుల మధుకర్, తేజ్‌రావు, దేవన్న, సురేశ్ పాల్గొన్నారు.

ప్రొఫెసర్ జయశంకర్‌కు ఘన నివాళి


ఆదిలాబాద్‌టౌన్: నివాళులర్పిస్తున్న ఏఎస్పీ


నేరడిగొండ: నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే

జిల్లా వ్యాప్తంగా ప్రొఫెసర్ జయశంకర్ జయంతి బుధవారం ఘనంగా నిర్వహించారు. ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలల్లో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. మలిదశ తెలంగాణ ఉద్యమంలో ముందుండి పోరాటం చేశారని గుర్తుచేశారు. తెలంగాణ ఉద్యమానికి తన జీవితాన్ని త్యాగం చేశాడని కొనియాడారు. నేరడిగొండ మండల కేంద్రంలో ఎమ్మెల్యే అనిల్‌జాదవ్, జిల్లా పోలీసు కార్యాలయంలో జిల్లా అదనపు ఎస్పీ బి.సురేందర్‌రావు జయశంకర్ చిత్రపటానికి నివాళులర్పించారు.

– సాక్షి, నెట్‌వర్క్


తాంసి: నివాళులర్పిస్తున్న తహసీల్దార్


ఇచ్చోడ: ముఖరా(కె)లో..

'ఇందిరమ్మ ఇళ్ల మంజూరులో విఫలం'

నార్నూర్: ఇందిరమ్మ ఇళ్ల మంజూరులో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందని బీజేపీ మండలాధ్యక్షుడు రాథోడ్ భిక్షపతి ఆరోపించారు. బుధవారం గంగాపూర్, తాడిహత్నూర్, భీంపూర్, నార్నూర్ గ్రామస్తులతో కలిసి తహసీల్దార్ కార్యాలయం ఎదుట నిరసన చేపట్టారు. అనంతరం తహసీల్దార్ జాడి రాజలింగుకు వినతిపత్రం అందజేశారు. ఇందిరమ్మ ఇళ్ల పేరుతో కాంగ్రెస్ నాయకులే లబ్ధి పొందారన్నారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను విస్మరించారన్నారు. కార్యక్రమంలో నాయకులు చాల్కుర్ ప్రకాష్, దేవిదాస్, తెలంగారావు, రాహుల్, శ్రీధర్, సంతోష్, రాజబాబు, సావన్, శ్రీకాంత్ పాల్గొన్నారు.


ధర్నా చేస్తున్న బీజేపీ నాయకులు

లక్క పురుగుల ఇబ్బందులపై ఫిర్యాదు

బేల: మండల కేంద్రంలోని సబ్ మార్కెట్‌యార్డు గోదాం లక్క పురుగులతో తీవ్ర ఇబ్బంది పడుతున్నామని బుధవారం ఏఎస్సై సంజయ్‌కు బాధిత కాలనీవాసులు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. రెండు నెలలుగా సాయంత్రం కాగానే లక్క పురుగులు ఇళ్లలోకి వస్తున్నాయని, తినేటప్పుడు ప్లేట్లలో పడుతున్నాయన్నారు. శరీరమంతా దురదకు గురవుతుందని, అనారోగ్యానికి గురవుతున్నామన్నారు. జైనథ్ మార్కెట్ కమిటీ పాలకవర్గం, మార్కెట్ గోదాం జిల్లా మేనేజర్‌లకు విన్నవించినా.. ఎవరూ పట్టించుకోవడం లేదన్నారు. కార్యక్రమంలో అంబేడ్కర్, ధనకర్, గంగూల్‌గూడ కాలనీవాసులు పాల్గొన్నారు.

ట్రాఫిక్ నిబంధనలు పాటించాలి

గుడిహత్నూర్: వాహనదారులు ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని ఏఎస్సై దిలీప్ అన్నారు. మండల కేంద్రంలోని ఉట్నూర్ ఎక్స్‌రోడ్డు వద్ద వాహనాలు తనిఖీ చేపట్టారు. ముఖ్యంగా మద్యం సేవించి వాహనం నడిపితే చర్యలు తప్పవన్నారు. ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ తప్పనిసరి ధరించాలన్నారు. ప్రతి వాహనదారుడు వాహనానికి అవసరమైన పత్రాలను వెంట ఉంచుకోవాలన్నారు.

డ్రోన్లతో వ్యవసాయంపై క్షేత్ర ప్రదర్శన

బేల: మండలంలోని చప్రాల, డోప్టాల, పాటన్ రెవెన్యూ గ్రామాల్లో బుధవారం మండల వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో డ్రోన్లతో వ్యవసాయంపై క్షేత్ర ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా పంట చేన్లలో డ్రోన్లతో పురుగుల మందు పిచికారీ విధానం, ఖర్చులు, సమయం ఆదాపై సాంకేతిక నిపుణులు శ్రీకర్‌రెడ్డి, ప్రియాంకలు వివరించారు. కార్యక్రమంలో మండల వ్యవసాయాధికారి సాయి తేజరెడ్డి, ఉమర్, రాజు, కృష్ణవేణి, రైతులు పాల్గొన్నారు.

ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలు పరిశీలన

సాత్నాల: ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం త్వరితగతిన చేపట్టాలని ఎంపీడీవో వెంకట రాజు అన్నారు. బుధవారం మాంగుర్ల గ్రామంలో ఇళ్ల నిర్మాణాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా పేదలకు ఇళ్లు నిర్మించేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. నిర్మాణ పనులు, నాణ్యతను పర్యవేక్షిస్తున్నట్లు వెల్లడించారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు, లబ్ధిదారులు పాల్గొన్నారు.


పరిశీలిస్తున్న ఎంపీడీవో వెంకటరాజు